క్లుప్తంగా

క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు

చౌటుప్పల్ : యువత క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బంగారిగడ్డలో దసరా పండుగ సందర్భంగా కూసుకుంట్ల కమలమ్మ–జంగారెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎండి.బాబాషరీఫ్, వార్డు అధ్యక్షుడు ఎండి.అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

తెలంగాణలో రాబోయేది బీసీల రాజ్యం



ప్రధాని మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట : తెలంగాణలో రాబోయేది బీసీల రాజ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పల్లె పాటి సత్యనారాయణ అన్నారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించిన నేపథ్యంలో శనివారం పట్టణంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బలహీన వర్గాల వ్యక్తిని సీఎంను చేస్తామని అమిత్‌షా చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాధూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బెలిదే అశోక్, నాయకులు రంగ సత్యం, బాలరాజు, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేటికీ వివక్షకు గురవుతున్న దళితులు

భువనగిరిటౌన్ : 76ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో నేటికీ దళితులు వివక్షకు గురవుతూనే ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు విమర్శించారు. శనివారం పట్టణంలోని సుందరయ్య భవన్ పలు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, సురుపంగ శివలింగం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, నరసింహ, స్వామి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు నాటడంపై హైకోర్టు స్టే

భువనగిరిక్రైం : పట్టణంలోని ఇండియా మిషన్ పాఠశాల ఆవరణలో 11కేవీ విద్యుత్ స్తంభాలు నాటడంపై ఇండియా మిషన్ సంస్థ ప్రెసిడెంట్ రేవా ఎస్ జూడ హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టు అక్టోబర్ 19న విద్యుత్ శాఖ పనులు నిలిపివేయాలని స్టే ఇచ్చినట్లు సంస్థ ప్రెసిడెంట్ రేవ ఎస్ జూడ శనివారం విలేకరులకు వెల్లడించారు. కాగా పాఠశాల ఆవరణలో అక్రమంగా విద్యుత్ స్తంభాలు నాటడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మద్దతు తెలిపిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నాక్ ప్రమోద్‌కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అతహర్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిండేటి స్టాన్లీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రింటర్ బహూకరణ

రామన్నపేట : మండలంలోని ఎన్నారం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న లగ్గాల శివాని జన్మదినం సందర్భంగా ఆమె తల్లితండ్రులు లగ్గాల స్వామి–కళమ్మ శనివారం పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజగోపాల్, ఉపాధ్యాయులు శివప్రసాద్, రమేష్, వెంకటేష్ ఉన్నారు.

ఎల్ఐసీని ప్రైవేటీకరణ చేయొద్దు

చౌటుప్పల్ : ఎల్ఐసీని ప్రైవేటీకరణ చేయకుండా చూడాలని ఎల్ఐసీ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డీఎస్.రఘు అన్నారు. శనివారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయంలో నిర్వహించిన 29వ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎంఎస్.శ్రీనివాసులు, వరగంటి నర్సింహ, పెరుమాండ్ల బాలస్వామి, సామ్యూల్, జి.వెంకన్న, గాదె సైదులు, బత్తుల వెంకటేశం, దేవరకొండ శ్రీనివాస్, జి.విఠల్, జి.భాస్కర్‌రాజు, ఎస్.సత్యనారాయణ, గణేష్, కామేశ్వరి, అరుణ, యాదగిరి, కిషన్‌నాయక్, శ్రీలక్ష్మి ఉన్నారు.

నియామక పత్రం అందజేత

తుర్కపల్లి : మండలంలోని తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన జొనికెన వెంకటేశ్‌యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూట్ మెంబర్‌గా నియమిస్తూ శనివారం పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, శంకర్‌నాయక్, భాస్కర్ నాయక్, నర్సింహులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ప్రచారంలో ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని లక్ష్మణ్‌నగర్, రేవనపల్లి, బస్వలింగేశ్వర కాలనీ, ముక్తాపూర్, మార్కండేయనగర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేనివిధంగా సబ్బండ వర్గాల సంక్షేమ కోసం అనేక పథకాలను అమలు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిందన్నారు. మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. కాగా పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ నాయకులు ఎండీ సుల్తానా తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తడక రమేశ్, కౌన్సిలర్లు దార్రెడ్డి మంజుల వేణు, కొంగరి కృష్ణ, రావుల లావణ్య శ్రీనివాస్, జల్ది నర్సింహ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, బాలచంద్రంగౌడ్,పాండు, గోదాసు సీతయ్య, రోషన్, రాజేశ్వరి, ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారాలతో హోరెత్తించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో పెంచికల్‌పహాడ్‌లో ప్రచారాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్ జక్క కవితా రాఘవేందర్‌రెడ్డి, పోల ప్రవీణ్‌కుమార్, సిలువేరు మధు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె మన్విత శనివారం పట్టణంలోని 19వ వార్డులో గల కుమ్మరివాడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, అజీమోద్దీన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొగిలిపాక, కెర్చిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కునపురి కవిత, మొగిలిపాక రమేష్, భిక్షపతి, శంకరయ్య, విష్ణు, భిక్షపతి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి యాదయ్య

మోత్కూరు : ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని బీసీ సంక్షేమ జిల్లా అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.యాదయ్య అన్నారు. మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ పి.మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కె.స్వప్న, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈఓలు సైదులు, గోపినాథ్, అశోక్‌కుమార్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురం, పుల్లాయిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. శిల్ప శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం క్వింటాళుకు రూ.2203లు ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ పక్కీరయ్య, సీఈఓ కిరణ్, రైతులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మోటకొండూర్ : మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం డీఆర్‌డీఓ నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, మార్కెటింగ్ డీపీఎం సునీల్‌రెడ్డి, ఏపీఎం సత్యనారాయణ, ఆర్ఐ రామారావు, మల్లేష్, సంతోష్, రైతులు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి 20రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే తాలు, తరుగు పేరుతో ధాన్యం తూకంలో కోత విధిస్తే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

సంపదను పేదలకు పంచిన ఘనత కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట : దుబ్బాక ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సంపదను సృష్టించి సంక్షేమ పథకాల రూపంలో పేదలకు పంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలో దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ గ్రామాల్లో రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచారసభల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇతరులు చేసింది శూన్యమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతులు, పేదలపై కక్ష ఉంది కాబట్టే రైతుబంధు, పింఛన్లు నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి, పేదల బాగుకోసం కష్టపడే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతుబంధు సమితి కన్వీనర్ బొక్క మాధవరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు నీల జయలక్ష్మీదయాకర్, మెట్టు మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గాదె పారిజాతముకుందం, దోమల సతీష్, బందెల రాములు, సాల్వేరు అశోక్, బొక్క పురుషోత్తంరెడ్డి, గ్రామశాఖల అధ్యక్షులు గుండాల రాంబాబు, మామిండ్ల అశోక్, కుమార్, డోగిపర్తి జానకి రాములు, సైదులు, చిన్ననర్సింహ పాల్గొన్నారు.

ఆలేరు గడ్డపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



బొమ్మలరామారం : పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ సునీత, భిక్షమయ్యగౌడ్

బొమ్మలరామారం : ఎన్ని శక్తులు ఏకమైన ఆలేరు గడ్డపై ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి సుమారు 120మంది నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్‌తో కలసి ఆమె పాల్గొని మాట్లాడారు. ఆలేరులో ఆదివారం జరగనున్న బహిరంగ సభను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. తనని మూడోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభచంద్రమౌళి, దామోదర్‌గౌడ్, బల్‌రాం, మహేష్, రాజన్, మల్లేష్, రాజు, కట్టా మాణిక్యం, బూడిద అనిల్, శ్రీనాథ్, ప్రవీణ్, స్వామి, రాము ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వినూత్నంగా ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వంటేరు సురేష్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లగూడెంలో గ్రామ సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే గొంగిడి సునీతను మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంపల విజయ్, పాల సంఘం చైర్మన్ మైదం రంగయ్య, సుందర్, వార్డుసభ్యులు శ్రీను, ప్రభాకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణంలో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార సభకు ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూడిద భిక్షమయ్యగౌడ్, ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. శనివారం వారు సభా ప్రాంగణాన్ని పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతుందన్నారు. పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో విశేష ప్రగతిని సాధించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పుట్ట మల్లేషం, మొత్కుపల్లి ప్రవీణ్, వెంకటేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ సోము వీర్రాజు



శ్యాంసుందర్‌రావును సన్మానిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ బూత్‌స్థాయి, విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుంచి గూడూరు నారాయణరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి మాట్లాడారు. ప్రతి కార్యకర్త తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావును సన్మానించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మధుకర్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, కర్నాటి ధనుంజయ్య, సీఎన్ రెడ్డి, దళిత మోర్చా జాతీయ నాయకులు వేముల అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎలే చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

నమ్ముకున్న కేడర్‌కు న్యాయం చేయాలి

- సముచిత స్థానం కల్పిస్తే పార్టీ గెలుపునకు పనిచేస్తాం
- పాల్వాయి స్రవంతి, పున్న కైలాష్‌నేత

చౌటుప్పల్ : మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత స్పష్టం చేశారు. అనూహ్యంగా రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానం టికెట్ కేటాయించడంతో వీరంతా కంగుతిన్నారు. వీరిద్దరు శనివారం రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో మునుగోడు నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశమయ్యారు. వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. అంతా కలిసి అధిష్టానం, టికెట్ దక్కించుకున్న రాజగోపాల్‌రెడ్డి ముందు పలు డిమాండ్‌లు ఉంచారు. ఎప్పటి నుంచో పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు వెంటనే పార్టీ, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో పాత కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. అదే విధంగా టికెట్ ఆశించిన తమకు సైతం న్యాయం చేయాలన్నారు. నియోజకవర్గంలో పెద్ద సభ ఏర్పాటు చేసి వీటిపై ప్రకటన చేయించడం ద్వారా కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని తీర్మానించారు. తమకు అన్ని విధాలా న్యాయం జరిగితే తామంతా కాంగ్రెస్ గెలుపునకు కలిసికట్టుగా పని చేస్తామని ప్రకటించారు.

ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏర్పుల గాలయ్య కోరారు. శనివారం పట్టణంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గిరి, లింగస్వామి, శ్రీను, సంజీవ ఉన్నారు.

వృద్ధాప్యంలో ఇబ్బందులకు గురిచేయొద్దు



కేసులను విచారిస్తున్న ట్రిబ్యునల్ చైర్మన్ జగన్నాథరావు

చౌటుప్పల్ : వృద్ధాప్యంలోని తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయొద్దని సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ జగన్నాథరావు అన్నారు. ఇటీవల వచ్చిన పలు ఫిర్యాదులపై శనివారం పట్టణంలోని ట్రిబ్యునల్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. వాది, ప్రతివాదులను పిలిచి విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్తులపై ఉన్న ప్రేమను తల్లిదండ్రులపై చూపడం లేదన్నారు. తల్లిదండ్రులు తమ సంతానంపై విసుగు చెందే పరిస్థితి తీసుకురావొద్దన్నారు. ట్రిబ్యునల్ తీర్పులను ఉల్లంఘిస్తే క్రిమినల్ చర్యలు తప్పవన్నారు. విచారణలో ట్రిబ్యునల్ సభ్యుడు, న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి, సెక్షన్ అధికారులు సురేంద్రశర్మ, స్వాతి ఉన్నారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



యాదగిరిగుట్ట రూరల్ : కాచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పేరవు సిద్దులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరులో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రజలంతా స్వచ్ఛందగా చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎజాజ్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, లోకేష్, జహంగీర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

యాదగిరిగుట్ట రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం ఆ పార్టీ నాయకులు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దిన్, ఎంపీటీసీ కొర్న నరేష్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, రామచంద్రయ్య, అన్నెపర్తి యాదగిరి, డి.రమేష్, భాస్కర్, వర్రె యాదయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి : ఆలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య, వెంకటేశ్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, రఘు, పట్టునాయక్, ఉపసర్పంచ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

పోటీ చేస్తా.. సత్తా చాటుతా

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి
- మునుగోడు టికెట్ దక్కకపోవడంతో శ్రేణులు, అభిమానులతో సమావేశం

చౌటుప్పల్ : సేవ్ మునుగోడు పేరిట బరిలో నిలిచి తన తడాఖా చూపిస్తానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయనకు మునుగోడు టికెట్ దక్కకపోవడంతో చౌటుప్పల్ మండలం మండల పరిధిలోని దామెర గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కృష్ణారెడ్డి ప్రత్యేకంగా సమావేశమై వారి నుంచి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భార్య, తమ్ముడు, కొడుకు అంటూ సీనియర్‌లు టికెట్‌లు తీసుకొని మిగతా నాయకులకు, కార్యకర్తలకు అన్యాయం చేస్తారా అని ప్రశ్నించారు. మొదటి జాబితాలోనే తన పేరు ఉన్నప్పటికీ ఇద్దరు ఎంపీలు కలిసి ఢిల్లీలో పైరవీ చేసి తన పేరును లేకుండా చేశారని కృష్ణారెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు సాధించినప్పటికీ నల్లగొండ జిల్లా సీనియర్లు మాత్రం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోనివ్వకుండా కుట్రలు చేస్తారని చెప్పారు. ఈ దొంగలను ఓడిస్తేనే కాంగ్రెస్ పార్టీకి శని వదులుతుందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. బీసీలు, దళితుల వద్ద డబ్బులు వసూలు చేసి తన సొంత పబ్బం కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ దానధర్మాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నకిరేకల్‌లో దైద రవీందర్, వేదాసు వెంకయ్య, కొండేటి మల్లయ్యను, భువనగిరిలో పంజాల రామాంజనేయులుగౌడ్‌ను రోడ్డున పడేశాడని అన్నారు. తనను సైతం డబ్బులు అడగగా తాను ఇవ్వకపోవడంతో టికెట్ దక్కకుండా కుట్ర చేశాడని మండిపడ్డారు. ఏదేమైనా సేవ్ మునుగోడు పేరిట బరిలో ఉండి తన సత్తా చూపిస్తానన్నారు. వేర్వేరు పార్టీల నుంచి ఆఫర్ ఉందని, ఆయా పార్టీల నుంచి పోటీచేయాలా లేక స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవాలా అనే విషయంలో అందరి అభిప్రాయాల మేరకు నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, చలమల్ల నర్సింహారెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, పాలగోని సత్యం, ఏపూరి సతీష్, మద్దం నర్సింహ, కొమ్ము భిక్షం, గూడూరు వెంకట్‌రెడ్డి, కేతరాజు అచ్చయ్య, భీమిడి ప్రదీప్‌జి, మాదగోని శేఖర్, రాజేష్, జక్కిడి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల కళ్లలో ఆనందం నింపిన కేసీఆర్

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట : ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతులను కాంగ్రెస్ పార్టీ ఆగం చేస్తే.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుల కళ్లలో సీఎం కేసీఆర్ ఆనందం నింపారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన సుమారు 250మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మహేందర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలేరు మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌యాదవ్, కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజయ్య, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్, తిమ్మాపూర్ అధ్యక్షుడు నాయిని బాలనర్సింహ, ఉపసర్పంచ్ దండు యాదగిరి, భువనగిరి ఏఎంసీ డైరెక్టర్ మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేష్, మండల అధ్యక్షుడు సీస భరత్‌గౌడ్, దత్తాయిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మాధవరం కృష్ణయాదవ్, ఉపసర్పంచ్ చందర్, జిల్లా నాయకులు కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రఘురాములు తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

ఏబీవీపీ పట్టణ కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణంలో ఏబీవీపీ ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం పట్టణ కార్యదర్శిగా మాకోలు మణికంఠ, సంయుక్త కార్యదర్శిగా సంజన, ఉపాధ్యక్షులుగా గణేష్, ప్రల్లవి, ప్రణయ, పవన్, జోనల్ ఇన్‌చార్జ్‌గా సిద్దార్థ, ఉమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు సామల సాయి, భరత్, సంజయ్ పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్ : 80సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్దే తమ ఓటు వేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శాంతిలాల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కార్యదర్శులకు, బీఎల్ఓలకు ఫారం–12డి పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబర్ 3న ఫారం–12డిని అర్హులకు అందిస్తామని, తిరిగి 8న బీఎల్ఓలకు అందించేలా చూడాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ వీరస్వామి, డీటీ సురేష్‌కుమార్, ఆర్ఐ వెంకటరామారావు, నరేష్‌నాయక్, సాయికుమార్, అశోక్, మాధవి, స్వాతి, భవానీ ఉన్నారు.

బీసీ వర్గాల ప్రజలు అధైర్యపడొద్దు

బీబీనగర్ : నియోజకవర్గంలోని బీసీ, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని, కాంగ్రెస్ తనకు టికెట్ ఇవ్వనందున నేడు కార్యాచరణను ప్రకటించనున్నట్లు పంజాల రామాంజనేయులుగౌడ్ వెల్లడించారు. కుంభంకు టికెట్ కేటాయించడం పట్ల ఆయన శనివారం హైదరాబాద్‌లో నియోజకవర్గంలోని బీసీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. త్వరలో కార్యాచరణ సమావేశం నిర్వహించి కార్యకర్తల అభీష్టం మేరకు ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. సమావేశంలో పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోద శ్రీనివాస్‌గౌడ్, యుగేంధర్‌రెడ్డి, బాలకృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు బద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శని వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్తమంలో పగిల్ల సుధాకర్, లింగస్వామి, ఎల్లయ్య, యాదయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామానికి చెందిన బుషిపాక అశోక్ కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. కార్యక్రమంలో ముశిపట్ల గ్రామసర్పంచ్ విజయనర్సిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లు చిన్నరమేష్, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, శివశంకర్, రమేష్, సందీప్ ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన ఉప్పల ముత్యాలు తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో సీఈఐఆర్ ద్వారా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు చేసుకున్న ఫిర్యాదు ఆధారంగా పోలీసులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ ఆచూకీ తెలుసుకుని శనివారం బాధితుడికి అప్పగించారు.

కరపత్రాల విడుదల

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నవంబర్ 5న నిర్వహించే మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలో సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సుక్క సుదర్శన్, బొమ్మ నర్సింహ, సతీష్, బద్రి యాదయ్య, పోషయ్య ఉన్నారు.

దళారులపై చర్యలు తీసుకోవాలి

గుండాల : అనుమతులు లేకున్నా ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెద్దపడిశాలలో నిర్వహించిన పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.–తరుగు పేరుతో కోత విధిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సత్యనారాయణ, ఖలీల్, బాలయ్య, అంజయ్య ఉన్నారు.